13340

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

శ్రీ హరిశతకము

ఇయ్యది

బాలకవి సంపత్కుమార రంగాచార్యులచే

రచియింపఁబడి

గుంటూరు చంద్రికా ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె

1916.

మొదటికూర్పు 1000 కాపీలు. వెల. 2 అణాలు.

పీఠిక.

ఆర్యులారా!

యీ శ్రీహరిశతకమును జదివినవారికెల్లరకును నియ్యది యే రచనాప్రాథమికమని తోఁచకమానదు. ఈనాశతకము లోకోపకారంబనిగాని, విద్యార్థిజనోపయోగంబనిగాని, పండితులకు ముదంబిడుననిగాని నాతలంపుగాదు. అప్రయత్నోద్రేకంబుగ లభించినకవిత యెట్టిదైనను లోకంబున విను చుట మంచిదని నాయభిప్రాయము. సుకృతుఁడును వైశ్యవతంసంబునునగు మ॥ రా॥ రా॥ జల్లా సుబ్బారావుగారు నాయెడల ననుగ్రహించి ధనలోపంబునకుం గూడదు నాకచ్చుఖర్చులన్నియు నిచ్చి తనకృతజ్ఞతను జూపినందులకు కొంతయో సంతసింపుచున్నాఁడ.

చ॥ సరసుఁడు, పండితప్రియుఁడు, ♦ సత్కృపవర్ధితకీర్తిభాగ్యుఁడున్,
వరసుగుణాకరుం, డనఘు ♦ వైశ్యవతంసుఁడు, జల్లవంశసా
గరశశి, సుబ్బరాయుఁ, డతి ♦ కారుణికాత్ముఁడు, నీదుభక్తుఁడో
మురహర, కృష్ణ, యాఘునని ♦ బ్రోవుము సంపదలిచ్చి శ్రీహరీ॥

ఇట్లు,

బుధజనవిధేయుఁడు

సంపన్ముదుంబ శింగరాచార్యులు.

శ్రీ ర స్తు.

నిర్విఘ్నమస్తు

శ్రీ హ రి శ త క ము.

ఉ॥ శ్రీవర, రాజశేఖర, విశేషకృపాకర, వైరిభీకరా,
భావితశౌర్యసార, పటుబాహుబలోత్తర, శూర, వీర, పా
పావళిమార, ధీర, సము ♦ దార, గుణాకర, దివ్యహార, వి
ద్యావిభవంబులిచ్చిమన ♦ సార, ననుగ్రహియించు శ్రీహరీ॥ ౧

ఉ॥ రామ, సురారినాయకవి ♦ రామ, సదాబహుధామ, సంతతో
ద్దామ, యుగస్థలప్రథిత ♦ దామ, గిరీశనుతస్వనామ, శ్రీ
రామ, లసత్కనన్మహిమ ♦ రమ్యమునీంద్ర మనోంబుజాభిరా
మా, మము నేలుమా, సతత ♦ మంచితసద్గుణధామ, శ్రీహరీ॥ ౨

చ॥ పరమపవిత్ర, మౌనిజన ♦ పంకజమిత్ర, ఖరాంశుచంద్ర సుం
దరతరనేత్ర, వైరిసము ♦ దగ్రచమూబలజైత్ర, ధాత్రిశం
కరనుతిపాత్ర, దైత్యగణ ♦ కంతవిలుంఠన భవ్యగాత్ర, పా
దరముగ నన్ను బ్రోవుము, ము ♦ దంబున(బాండవమిత్ర, శ్రీహరీ॥ ౩

చ॥ వినుతకనత్కనక ♦ వేష, నిరంతరసత్యభాష, స
జ్జనహృదయాబ్జపోష, విల ♦ సన్మణిభూష, దయావిశేష, దు
ష్టనిచయశోషభక్తవర ♦ సంచయపోష దయాలసఝ్ఝరిం
దనుపుము మమ్ము చేతము, ము ♦ దంబుగ నం, గతదోష శ్రీహరీ॥ ౪

ఉ॥ పాలితమౌనిజాల, సుర ♦ వైరిచమూలయకాల, శ్రీరమా
లోల, దయాసుధాకరపరి ♦ లుంఠితపాపలతాసమూల, గో
పాల సమూహపాల, రిపు ♦ వర్గవిదారణశీల, రావణో
న్మూల నధీవిశాల, మము ♦ బ్రోవుము సుందరచేల, శ్రీహరీ॥ ౫

చ॥ పరమపవిత్రకీర్తి, సుర ♦ వందితమూర్తి, సమస్తశస్త ని
ర్జరనుత నామపాతకవి ♦ రామ మురాసురకంఠలుంఠ నో
ద్ధురపటువిక్రమక్రమవి ♦ ధూతవిరోధిచమూపరాక్రమా
ఘోరముల నెంచవేల, గరు ♦ ణింపుము సద్గుణజాల, శ్రీహరీ॥ ౬

మ॥ హరి, నారాయణ వాసుదేవ, మురసం ♦ హారీ, హృషీకేశ, శ్రీ
తరుణీమన్మథ, కృష్ణ, కేశవ, మహా ♦ త్మా, రామ భూపాలకా,
స్థిరకారుణ్య కటాక్షవీక్షణసుధా ♦ సింధూ, జగద్రక్షకా,
నరసింహా, పటుగంహ, నన్ను గరుణన్ ♦ రక్షింపవే శ్రీహరీ॥ ౭

ఉ॥ దానములందు, సద్గుణవి ♦ ధానములందు, నగణ్యపుణ్య సం
ధానములందునన్, శశవ ♦ ధానములందు, సమస్తకర్మసం
తానములందు, సూనృతవి ♦ తానములందు, ననున్, సదా, సమా
ధానముఁజేసి ప్రోవుమని ♦ ధానము గానిరతంబు శ్రీహరీ॥ ౮

చ॥ ధరగలసత్కవీశ్వర వి ♦ తానము నెమ్మది బ్రస్తుతించి, స
చ్చరితునికృష్ణమూర్తి పద ♦ సారసముల్ భజియించి, మించి యీ
తెరగున, నీపయిన్, ముదిము ♦ దెసవమీరగఁజెప్పబూనితిన్
బొరిబొరిహృద్య పద్యశతి ♦ ముందగుదీవనలిమ్ము శ్రీహరీ॥ ౯

శా॥ ఏమాతప్పులొ, యొప్పులో, మనములో ♦ నింతేనిగోపింపక
య్యా, మన్నింపగదయ్య, నిన్ సతతముం ♦ బ్రార్థింతునయ్యా కడు
న్నామీదన్ దయనుంచుమయ్య, యెటులై ♦ నం గానినీకీకృతిన్
స్వామీయర్పణజేతునయ్య ♦ ననుబ్రోవన్ రావయా శ్రీహరీ॥ ౧౦

శా॥ బాల్యోద్రేకముమైనొనర్చితినినీ ♦ వైబద్యముల్ నూరుసా
కల్యంబౌ మన మొప్పదీనిగొని న ♦ న్నావంగ నుంకింపుమా
కల్యాణంబులగూర్పుమా, కరుణకై ♦ కాపుంటినాబాల్యచా
పల్యంబన్నియు దప్పులైననిటులం ♦ బల్కించెనో శ్రీహరీ॥ ౧౧

శా॥ ఏవేళా బాలుఁడ నీపదాబ్జ పఠనం ♦ బేయిట్లు వాక్రుచ్చెగా
నీమిమ్ము న్నంబరమాత్ము భక్తవరదున్ ♦ వీరున్ మహాధీరు శ్రీ
రామున్ సర్వజనాభిరాము ప్రియగా ♦ కన్ నూరుపద్యంబులన్
కేమాడ్కిన్ విరచింతు నీపయిగిస్వా ♦ మీమూఢుఁడన్ శ్రీహరీ॥ ౧౨

చ॥ కవులు మదీయ పద్యకృత ♦ కంబున కుందలలూపకున్న, భూ
ధవులును మేలుమేలనిము ♦ దంబున విత్తము నీయకున్న, ని
క్కువనము దేశదేశముల ♦ క్కైదిరు గాడకయున్న, గాని, కే
శవ, శివపూజ్య, మీచరణ ♦ సన్నిధి జేర్చదనయ్య శ్రీహరీ॥ ౧౩

ఉ॥ బత్తి వెలుంగ, నెంతయు బ్రీ ♦ పత్తి చెలంగ, త్వదీయ గాథలన్
హత్తిన కోర్కెతో, నెవఁడు ♦ హాయి నెయిన్ను ప్రతిఁ జేయువాఁడె లో
కోత్తరుఁడై త్వదీయకృప ♦ నొప్పుగ గాంచ సమర్థుఁడై సుధీ
సత్తముఁడై నిరంతరము ♦ సన్నుతికెక్కును సుమ్ము శ్రీహరీ॥ ౧౪

శా॥ నిన్నే గొల్చెద, నిన్నె దల్చెద, మది ♦ న్నీ నామమే నమ్మెదన్,
నిన్నున్ గొల్వకయుండ నేను తృణము ♦ న్నికంబుగా నెమ్మెదన్
నిన్నుం బోలెడు వేల్పులేడనుచు, ధ్యా ♦ నింతున్ సదాయెంతయున్
నన్నుం బ్రోవుము స్వాశ్రితావనచణా ♦ నారాయణా శ్రీహరీ॥ ౧౫

ఉ॥ నీకథ లాలకింపుచును, ♦ నిన్ను సదా మది సన్నుతింపుచున్,
నీకృప గోరుచున్, మరియు ♦ నీశ్రితకోటికి దృప్తి సేయుచున్,
నీకయి సర్వ మర్పణము ♦ నిక్కముగా నొనరించువాఁడె లో
కైకనుతుండు, ధన్యుఁడతఁ ♦ డే, యతఁడే, వరకీర్తి శ్రీహరీ॥ ౧౬

ఉ॥ నీమహిమంబు నీకథలు ♦ నీమృదుమృద్యవచోవిశేషమున్,
నీమహనీయసంపదయు ♦ నీశ్రితరక్షణ తత్పరత్వమున్,
నామది నెంచియున్న గల ♦ నా, వలనా, లలనామనోజ, నా
కీమహి, బ్రహ్మకైనవశ ♦ మే, యశమే పొగనిమ్ము, శ్రీహరీ॥ ౧౭

ఉ॥ నీనడలందముల్, మరియు ♦ నీ మెయిచందము, నీ మొగంబుసొర్
నీనుడికారపున్ సొంపులు ♦ నిక్కము బ్రహ్మయు చెన్నశక్తుఁడే?
మానకనట్టిచో, నొకరి ♦ మాటయటుండగనిమ్ము, చూచినన్
నేనెటుజాలుదున్, వరము ♦ నిప్రవరార్చిత పాద శ్రీహరీ॥ ౧౮

ఉ॥ ఎంతటిపాపచిత్తుడనొ ♦ యెంతటిదుష్ట పరీతవృత్తినో,
యెంతటిక్రూరకర్ముడఁనొ ♦ యెంతటివాఁడను గాక యున్న, నా
స్వాంతమునందు, నంతయును ♦ త్వత్పదభక్తి నెరుంగనేరన
న్నింతటివాని, నెట్లుకరు ♦ ణింతువొ నీభరమయ్య శ్రీహరీ॥ ౧౯

చ॥ కవితము జెప్పనేర్చుటది ♦ కల్గినగల్గును కాక యక్కటా
భవహరమైననీకథల ♦ బాగుగదోచినవట్లువర్ణనల్,
జకిమెయి సేయుచున్, వినఁబ ♦ సందుగ, గొల్వక యుంటపాడియే,
వివిధవిధంబులన్ ధనము ♦ విశ్వమునన్ స్థిరమానె శ్రీహరీ॥ ౨౦

ఉ॥ నారదునిం, బరాశరుని ♦ నాతిని ద్రోవది, ధర్మపుత్రు, న
క్రూరుని, భీష్మముఖ్యులుగ ♦ కోవిదులం గరుణింపవేయటుల్
నేరములన్ క్షమించి, కృప ♦ నించి, త్వదాశ్రిత కోటిలోపలన్
వారక, నొక్కవానిగ నెం ♦ నప్పుము, నన్నుపయోద శ్రీహరీ॥ ౨౧

ఉ॥ శ్రీహరి, యాదిదేవుఁడు, వి ♦ శేషదయాపరుఁ డాత్మ రక్షకుం,
డాహవదోహలుండు, విజ ♦ యాంకుడు, చక్రి, యశోదపట్టి, సం
దేహములేకఁ బ్రోచునని ♦ దిగ్విదితంబుగ జాటబంతు, నీ
దేహము దాల్చినందుల కి ♦ దేపనియంచుదలంచి శ్రీహరీ॥ ౨౨

మ॥ అమరేంద్రుండు, హరుండు, ధాతయును, ని ♦ న్నారాధనంజేసి, ని
న్ను మదిన్నిల్పి తపంబు సల్పినను, మా ♦ న్యుల్ వారికి న్నీదుమా
య మహిందాట, నశక్యమైనపుడు వీ ♦ డానిన్ను ధ్యానించువాఁ
డు, మహాత్మా కరుణింపవే త్వరగఁ గీ ♦ డుల్ ద్రోయవే శ్రీహరీ॥ ౨౩

చ॥ అకటకటా! వృథాజనన ♦ మందితి నేమియు నర్చ్ఛవాఁడ, నే
రికిని దరిద్రమీయను, హరీ, జగదీశ్వర! ♦ రామరామ, నై
రికినది వద్దువద్దు విన ♦ రించిన నయ్యది యున్నచో, నమూ
యిములను జెప్పనేల, బుధ ♦ లే, శ్రమ మొందుదురయ్య శ్రీహరీ॥ ౧౮

మ॥ అభిమాన గ్రహబద్ధచిత్తుఁడ, మహా ♦ త్మా, యెట్లు రక్షించెదో
విభవంబేర్పడ నొక్కవాఁడయిన, ని ♦ న్విష్ణున్, జగజ్జిష్ణు, లో,
నభయంబేగఁగఁ, గొల్వనేరనకటా ♦ నాపాటు లేమందున
య్యా, భవత్పాదములాశ్రయించితి ను ♦ మ్మా గావుమా, శ్రీహరీ॥ ౧౯

మ॥ అపచారంబుల పెక్కు జేసితిని, ద ♦ ర్పాత్ముండనై నేను వా
విపరీతంబులఁ ద్రోసిపుచ్చి యెటులన్ ♦ వీక్షించెదో, సత్కృపన్
నృపమౌనీంద్ర జనావనున్, నినువినా, యీధాత్రి నానేరముల్
కృపతోడన్ క్షమియించి, ప్రోవదగవా ♦ రెవ్వారలో, శ్రీహరీ॥ ౨౦

చ॥ నలిపితి, దుష్టకృత్యములనాలదలంచితి పాపవృత్తులన్
నిలిపితి నిన్ను గొల్వకయె నింద్యములౌ ♦ పనులందు బుద్ధి నే
నలజడి పడ్డవాఁడ నక ♦ టా, యవియన్నియుఁ ద్రోసిపుచ్చి సొం
పొలయఁగ నన్ను బ్రోవఁగల ♦ యన్ శరనిర్జిత వైరి శ్రీహరీ॥ ౨౧

ఉ॥ సంతసమొప్పఁ గామినుల ♦ సౌరసన్ మఱి జొక్కి, నిక్కియ
క్కొంతుని; బారికింగదలకి ♦ కారులు ప్రేలుచు, పెద్దవారితో,
వింతయ నీదుభక్తులఁ బిలిచి హాసియింపుచు, దిర్గవాఁడు, దై
త్యాంతక, యోగ్యుఁడౌనె, యధ ♦ మాధముఁడే యగుఁగాని శ్రీహరీ॥ ౨౨

చ॥ ధనమది గల్గి, పుణ్యులకు ♦ దానము సేయక దాఁ భుజింపకే,
మనుజుఁడు హీనవృత్తి, నస ♦ మానముగాఁ గలుషంబుఁ జేసియున్
ఘనముగ నొక్కమారు నిను ♦ "క్రిష్ణ నన్ బ్రోవుమ" టంచు వేడినన్
దనరఁగ ముక్తుఁడయ్యెడు క ♦ దా, విదితంబుగ నెంచ శ్రీహరీ॥ ౨౩

శ్రీహరిశతకము.

మ॥ కలకాలంబు ధనంబు నిక్కమనుచుఁ గాంతాసుతుల్ సత్యమం
చు, నిలయంబేనిహ, యంచు నెవ్వఁడు, మదిన్ శుద్ధాంత కాంతాజనం
బులు, సేవింపగ గర్వమొందు నతఁడే మూఢుండు మూర్ఖుండు దు
ష్టులలోఁ బెద్దయతండె పాపయనుభవించున్ దుర్గతిన్ శ్రీహరీ॥ ౩౦

శా॥ ఘోరావిక్రమవంతుఁడన్, నృపతిమాన్యస్వీయచారిత్రుఁడన్,
వీరుండొరు లొడనేమియనుచుం ద్వేషించి నీభక్తులం
గారింపంగను, జాచిరూర్ఖ్యుఁడువిభో ఖ్యాతామరగ్రామణీ,
వీరారాతికులద్విపతుయాసృణీ విశ్వాగ్రణీ, శ్రీహరీ॥ ౩౧

మ॥ నినుఁగొల్వన్ మదిలేక సుఁతయును గానీపోని, యొక్కైన, నం
చనుమానింపక, హింసజేయుచు, నహో యంబైనసంసారమం
దు, నిమగ్నుండయి, సత్పథంబునకు, సంధంబైనవాఁడెట్లు, నీ
ఘనకారుణ్యము, జెందపాత్రుఁడగు నిక్కంబిదిగన్ శ్రీహరీ॥ ౩౨

ఉ॥ ఊరకఁ బెద్దవారివచనమ్మునకు బూనకధర్మమార్గసం
చారము లెందు బాపముల జాలనొనర్చుచు, మోహబద్ధుఁడై,
వారక జ్ఞానిమైనను భవాంబుధిదాటగశక్తిలేక, న
య్యారె, మునుంగుచుండునుగదా, పరికించిచపించ శ్రీహరీ॥ ౩౩

మ॥ అకటా యేమనిచెప్పవాఁడ, జగదీశా, దేవకీనందనా,
వికలత్వంబున నెండ్లకేఁగియు మహాకృష్ణత్వమేపార, మా
చ్చిక, విత్తంబునకై, శిరంబువణకన్ శ్రీరంగనీతుల్, వచిం
చి, కడుందానటు సేయఁజూచుటతగానే శ్రీనాయకా, శ్రీహరీ॥ ౩౪

చ॥ తనరగనంతయున్ విధివిధానమటంచు నెరుంగకక్కటా
మనుజుఁడు చేయబూనుపని మానకనైనరొడన్ స్వపౌరుషం
బని, విఫలత్వమొందినన హోవిధిచెయ్దమటంచు, నాత్మలో
ననుఁగాని పాపకూపములయందునఁగూలుచునుండు శ్రీహరీ॥ ౩౫

చం॥ బ్రతికినయంతకాలమును ♦ బాగుగ నీభజనంబుసల్పిరో
గ్యతముడటంచుఁ బేర్వడసి ♦ క్రన్నన నీశ్రితజాలముల్ దన
స్థితియుఁ గలంతకాలమును ♦ జెన్నుగఁ దన్పుచునుండువాఁడె పో
యతులితు, డుత్తముండును ♦ మహాత్ముడన, న్వెలుగొందు శ్రీహరీ॥ ౩౬

మ॥ భవరోగంబునకౌషధంబు, మదరి ♦ ప్రాంతాగ్నికిన్నీరు, మో
హాంధకారత్వాటవికిం, గుఠారము, మహా ♦ హైన్యాద్రికిన్వజ్రమీ
భువిలో నెంచగ నీదు నామమహిమంబుం, బోలునొం డెద్ది, శ్రీ
ధవ, నారాయణ, భక్తవత్సల మహా ♦ త్మా, కేశవా, శ్రీహరీ॥ ౩౭

మ॥ శ్రుతులున్నీ కథయే కదా నుడువగా ♦ సొంపారగా, నెల్లడన్
స్మృతులున్నన్నే, భజింపనిన్నితరముల్ ♦ సీసీ మదాంధుండనై,
మతినింతేనియు బాపబుద్ధి విడక ♦ మ్మాడిం జరింతున్ సుమీ
గతినీవేయిక వేఱులేదు కనుమా ♦ కారుణ్యతన్ శ్రీహరీ॥ ౩౮

మ॥ ధనమానున్న, హుళక్కి పుణ్యము, భవ ♦ త్పాదార్చనం నాస్తి, పా
పస్ఫాళంపత్వ మమోఘమంచునిను, గొ ♦ ల్వన్ సత్కృపన్ వేగఁ బ్రో
పవనీ వేమరి జాపకుండినను నీ, వేసమ్ములక్ష్మీశ యీం
పెవయు న్స్వరోక దిక్కులేదెటులందం ♦ డ్రీ ప్రోతువో శ్రీహరీ॥ ౩౯

చం॥ వెలదుక యొక్కనట్టడవి ♦ ప్రేమయనన్, హరిగర్జితంబు, పు
త్రులు, శరభాదిజంతువులు ♦ హూఢమొయున్ భవమన్న నగ్ని సొం
పలరగ నిట్టియాపదల ♦ నందుచు గుందుచు డిందుచున్ హరీ
యలసితి నెట్లు బ్రోచెదవ ♦ యా రఘునందన నన్ను శ్రీహరీ॥ ౪౦

చ॥ తెలియనివారుకొందరు, మ ♦ దించి మదంబునమీరు మేమటం
చెలమివచింపుచుం జడుదురేనును, త్వత్పదపద్మభక్తుఁడన్,
బాలుపుగ భక్తునిన్, సఖునిబోలె, నను గ్రహముంతువంచు, లోఁ
దలచితిఁ గాన నన్ సఖునిఁ దప్పకఁ బ్రోవవిదేమి శ్రీహరీ॥ ౪౧

ఉ॥ ఆదటనిన్ను గొల్వఁగ, న ♦ యారెపరాశరపుత్త్రకుండనో,
వాదము జేయనేల, గజ ♦ వర్యుఁడనో, యలనారదుండనో,
యాద్రుపదాత్మజాతనో, మ ♦ హామునినో, బలినో, నిజంబు, ప్ర
హ్లాదుడనో, యకించనుఁడ, ♦ హా, యెటు ముక్తిఁ గందు శ్రీహరీ॥ ౪౨

ఉ॥ చిన్నికొమారుపల్కులనుఁ ♦ జెన్నుగ నెన్నఁగ దల్లిదండ్రులె
ట్లున్నతిఁ జూతురో యటుల ♦ న్యూనతఁ జూడకఁ గావుమన్న నీ
కన్న ధరిత్రి నెవ్వరికఁ ♦ గ్రన్ననమున్న నన్నుఁ జూచువా
రన్నగ నెట్టులైనఁ దను ♦ రే, శరణంబని, యెంతు, శ్రీహరీ॥ ౪౩

చ॥ ధనమది లేదు, పాపములు ♦ తద్దయునిండెను, వృపాలపూజల
న్ననువహి, యుంచు వేసితిని, ♦ నన్నెటుఁ బ్రోతువో, సర్వమీవె, నీ
యనుపమకీర్తిఁ వింటెని, మ ♦ హాత్మ ధనంబుసుఁగీతిఁ విద్యయుం
దనర వనుగ్రహింపుము, ప ♦ దంపడి మోక్షసుఖమ్ము శ్రీహరీ॥ ౪౪

చ॥ ఎవరెటులన్నగాని, నిను ♦ నేమరకుండెదఁ బాపవృత్తిదొ
దవులను ద్రోసిపుచ్చెద య ♦ థార్థము, నీకృపయున్న వాఁడనీ
భువిని వశ్యమైనదెది, ♦ పొల్పుగఁ గల్పకమీవె యుండఁ ద
న్న్వవయొది మారసుందరవిమంథిత భార్గవశౌర్య శ్రీహరీ॥ ౪౫

శా॥ శ్రీసీతామణి యంకపీఠిఁ దనరన్, ♦ సేవింపహనూనుల్, సుమి
త్త్రానూనుల్, వరచామరంబులను, చే ♦ తం దాల్చి కైసేయఁగా,
వాసింగుల్కుచు నంజనాతనయుఁ డుం, ♦ బాదంబులొత్తంగ, మేల్
హసాసొప్పన్, వెలుగొందు నిన్ను గడశ ♦ క్యంబౌనుకో, శ్రీహరీ॥ ౪౬

ఉ॥ క్రూరుఁడు, పాలసుం, డతిహ ♦ యండు, సురారి, విభీషణాగ్రజుం
డారయఁ దప్పుజేయును ♦ నాజి నితద్దశకంఠ లుంఠన
త్వారచనం బొనర్చి, తను ♦ భక్తవిభీషణుఁ బ్రోవలేదె శృం
గారగుణాకరా, భవవి ♦ కారవిదూర, యుదార శ్రీహరీ॥ ౪౭

శా॥ ఏవేదాఢ్యుఁడ, వీఁడు పుత్రవరుఁడ, న ♦ న్నేరీతి రక్షింపవో
కావీ చూచెద నింతకన్నతగునా ♦ కస్మిన్న నాపై దయా
యేవా పిచ్చుకపైని బ్రహ్మశిరమే ♦ యస్మికళక్యంబులే
రైన న్నా పరిపాలనంబు లెవనిం ♦ బ్రార్థించెదన్ శ్రీహరీ॥ ౪౮

మ॥ ఎటులైనం దమదే ప్రసాదమని నా ♦ వ్యాత్తివిరిలోనమ్మినా
నెటులం ద్రోతువొ యెట్టులే లెదవొపా ♦ పేచ్చన్ నివర్తింపగా
నెటులాహింతువొ నీదియే భరము నా యీదేహముల్ సర్వ మె
ప్పటికిన్ నీ యదియే యటంచును నినుం బ్రార్థించెదన్ శ్రీహరీ॥ ౪౯

ఉ॥ అన్నలు దమ్ములున్ సుతులు ♦ నాప్తులు బంధువులొజ్జలున్ మదిం
బన్నగ నిన్నుగాఁదలచు ♦ వాఁడనుమీ కమలామనోహరా
యెన్నిక ద్రోవకున్న నిక ♦ నేమిటికీ తను వాదిదేవ కా
మన్నది కాకమానదెటు ♦ లో నిను వీడకయుండు శ్రీహరీ॥ ౫౦

ఉ॥ భాగ్యము, నీదియే భరము ♦ పాలనముంచిన, నీటముంచినన్,
భాగ్యములున్న సార్థకమె, ♦ భక్తివినా, యకటా పురాణమై
రాగ్యమె యెయ్యెనా చదువు ♦ రామ, హరీ, జగదీశ, కృష్ణయా,
వైరాగ్యతయిచ్చి ప్రోవవలయున్, నను నెప్పుడు శౌరి శ్రీహరీ॥ ౫౧

ఉ॥ నీదగుమాయఁ దాటగలనే ♦ వసుధాస్థలి, లోకరక్షకా
కాదననేల, బ్రోవుమిఁక ♦ గ్రన్ననీదగు మాయమున్న గా
రీదయితుండె, తానువివ ♦ రింపగఁ దాటగలేక యున్నచో,
నేదరియింప నేర్తునా, వ ♦ చింపుము లోకశరణ్య శ్రీహరీ॥ ౫౨

చ॥ వినుము, భవత్కథామహిమ, ♦ బృథ్విని నెవ్వఁడు సంచరించువాఁ
డనఘుడు యోగ్యుడుత్తముడు ♦ దారచరిత్రుడటంచు చెప్పెదన్
వినక భవత్కథామహిమ, ♦ బృథ్విని నెవ్వడు సంచరించు వా
డనయుడు, పాపి, దుష్టుఁడధ ♦ మాధము, డంచువచింతు, శ్రీహరీ॥ ౫౩

చ॥ భరతుఁడు, లక్ష్మణుండు, కపి ♦ వారము, వానిజనం, బరఘ్నుఁడున్,
బరమముదంబుతోడ, మిముఁ ♦ బ్రార్థనఁ జేయఁగ వారి కామ్యముల్,
త్వరగ దొసంగి వారలను ♦ బాలనఁ జేసితివంచు వింటినీ
చరణములాశ్రయించితి ని ♦ న్నయ్య నన్నటుఁ బ్రోవు శ్రీహరీ॥ ౫౪

చ॥ భవదురుసద్గుణంబులను ♦ బ్రస్తుతిఁ జేయఁగ నావశంబె యీ
భవహరనన్నుఁ బ్రోవఁదగు ♦ వారెవరయ్యా, నిను న్వినా, ధరన్
భగవతనామ, మ్మహాపాతకముఁ ♦ బాపెడుఁ దండ్రి నమోఘవృత్తి సం
భవరహితాత్మగా నలుప ♦ నానను సత్కృపతో శ్రీహరీ॥ ౫౫

ఉ॥ దుఃఖకరంబు సంసృతికి ♦ దూరునిగా నొనరింపవయ్య, శ్రీ
యాఃఖనివైన నిన్ను మన ♦ మందుఁ దలంచెద నయ్య, నిత్యమం
హాఃఖరకృత్య పీడితుఁడ ♦ నయ్య, దయానుగ్రహముంచు మయ్య, రా
మఃఖలు దైవపుంచు నిను ♦ మానుగఁ గొల్చెదనయ్య, శ్రీహరీ॥ ౫౬

ఉ॥ అక్కటరే మిసేయుదుఁ ద్వంద్వాశ్రియమెక్కడ, నేడ, నేను, న
న్నొక్కడ, దేవలోకమది ♦ యేడ, యహా దగపిల్లుచుంటి, నా
కెక్కడి, యేలినాటిశని, ♦ యీభవరోగము, ప్రాప్తమయ్యె, న
న్నక్కృపతోడ, బ్రోవదగు ♦ నయ్యననన్, మదమెప్ప శ్రీహరీ॥ ౫౭

శా॥ నీలీలల్, జగదాది భూతములు నీ ♦ నింద్యాస్థితుల్, పాపముల్
నీలాకర్ణ్యము, లోకమాయయకదా ♦ నేనెట్లు నీసత్కృపన్
బోలంగోరెద గోరియుట్లుగనుదున్ ♦ మూర్ఖుండ మూఢుండ దు
ష్కీలుండన్ ననునిట్టివానిఁ గృపగాంచి ♦ పన్నైరెన్ శ్రీహరీ॥ ౫౮

శా॥ ఏమీ తోచదు బుద్ధినిల్వదు త్వదీ ♦ యేచ్ఛన్ననంగాఁచినన్
స్వామీ గావకయున్న నమ్మతినిఁ ♦ బద్మాత్మలోకేశ్వరా
నీమాహాత్మ్యము నెన్న నేరతరమా ♦ నిక్కంబుగా మాధవా
నామీదం గృపనుంచి ప్రోవఁగదగు ♦ న్నారాయణా శ్రీహరీ॥ ౫౯

ఉ॥ ఎన్నియొ పాపముల్ గలిగి ♦ యే నరజన్మము నెత్తుటందులో
బున్నెముపుంటచేత, నిలఁ ♦ బూరుషుఁడై జనియించుటందులో

కన్నగ జ్ఞానవంతుడగు, ♦ యెంతయుభాగ్యముజ్ఞానిగానివా
మన్ననజాతురే యతనిమా ♦ న్యులు కెమ్మదియందు శ్రీహరీ॥ ౨౦

శా॥ సంసృతి పెద్దనూతి, గతి ♦ సారము, నందుమునింగి, యెన్నిరో
హింసలజేయుచున్, జెడుచు ♦ నెల్లెడఁ బెద్దలదూలనాడుచున్,
మాంసము మద్యమున్గుడిచి ♦ మాయురెదుష్టులు పెక్కులుండిరో
కంసవిదార, వారికిల ♦ కార్యములన్వ్యసమాను, శ్రీహరీ॥ ౨౧

శా॥ కుంతీపుత్రులపై, బరాశరునిపై ♦ గోపాలిపై, గుబ్జపై
దంతీనాథునిపై విభీషణునిపై ♦ దాసాళిపై, నింతయున్,
స్వాంతంబుంచి, యనుగ్రహించి కరుణం ♦ బాలించి రక్షించి తత్
చ్చింతల్ వాసెడునిన్ను భక్తిమతితో, సేవించెదన్, శ్రీహరీ॥ ౨౨

శా॥ రక్షోనాథలతప్పులెనవిడితో ♦ రంభైనకారుణ్యతన్
దక్షత్వంబునఁబ్రోచినాడవహహా ♦ దైత్యాంతకుండన్ననీ
పక్షంబైనదలంచకే, మురహరా ♦ ప్రార్థించినంబ్రోవవా,
నీక్షాత్రింబదియా ననున్ ఘనకృప ♦ నీక్షింపవా, శ్రీహరీ॥ ౨౩

శా॥ ఔరానీదయ సెంపునేమిగుల సంప్రార్థించినంగాని, యా
కూరాగార, విదేమిపాప మవునా నూరిద్విమద్భర్త, ని
న్నీరక్షింతువ యేలబ్రోవ వరులం ♦ జేపట్టునీకెట్టులన్
భారంబౌనను, బోటివాడు, నృహరీ ♦ పాలింపుమీ శ్రీహరీ॥ ౨౪

శా॥ నేనెట్లైననునీదియేభరము వో ♦ నీ, యెన్నినాళ్లైనగా
నీ, నామాటలునీచెవింజొరవ, తం ♦ డ్రీభక్తచింతామణీ,
న్యూనత్వంబునకేమిలెక్క యహహా నూగ్నద్యముల్ నీకిదే
యానందంబున నర్పణంబిడుదున ♦ య్యాకేశవా, శ్రీహరీ॥ ౨౫

శా॥ నీకాల్ రాతినినాతిఁజేసె, మరియు ♦ న్నీహస్తపద్మంబులే
వే, కుబ్జాంగన నప్సరస్సతినిగా ♦ వించెం ద్వదీయాస్యము
స్తోత్రప్రాప్తిమనాల్గువేదములను ♦ న్సొంపార, దావయ్యెగా,
లోకాధారములయ్యె, నీకనులు మే ♦ ల్జోహారిదే శ్రీహరీ॥ ౨౬

శా॥ తల్లిందండ్రులచేత స్నేహితులచే ♦ తం, జుట్టపక్కాలచే
బిల్లల్మెకలచేత, సంసృతిమ ♦ హాబ్ధిం గూలినానయ్యయో,

పుల్లాంభోరుహపత్రనేత్ర యెటులం బోషింతువో యెట్లు ప్రో
దృల్లీలన్ యశమందఁజేయుదువొ నీ • దాసున్ననున్ శ్రీహరీ॥ ౨౭

ఉ॥ సంతతిలేనియిల్లు నృప • సమ్మతిలేనికవిత్వముల్ ముదం
బింతయులేనిజీవనము • హీనము గానిరిలేనిదాతృతా
చింతనమున్ ద్వదీయపద * సేవలభింపఁగఁ బోనిస్వాంతముల్
దంతిఫలప్రదా భువి వృ * థా యగు దైత్యవిదార శ్రీహరీ॥ ౨౮

శా॥ గండాగొండితనంబుబూని పయికిం * గర్గోమహాభక్తియుం
గ్రొండౌరీతిని బండితావళికి నే * దో యీఁగఁగల్పించి గా
రండి పొండిఁక రేపుమాపనుచు నా * గా యోగ్యలోకస్థుంబిమున్
రెండా వాక్కులు మానియానునను * ర్యం జెప్పుమా శ్రీహరీ॥ ౨౯

మ॥ కనులున్నందుకు నిన్నుఁజూడవలె నీ * కల్ హస్తపద్మంబుగ
ల్గినఁబూజింపవలెన్ పదద్వయము ల * గ్గెంగావున న్నీదు ప
ర్యవమున్ చేయఁగఁ బోవలెన్ గడునుతిం * చంగావలెన్ గంఠముం
డినభాగ్యంబుననంచు మోదమునఁ బెం * టిల్ బోవనే శ్రీహరీ॥ ౩౦

ఉ॥ ప్రాభినుతుల్ వాదంబెసఁగ • రక్కసుఁడొక్కఁడు వాగ్ధముంచగా
శ్రీమహిళామనోహర విశేషకృపాకర నీవు మత్స్యమై
సోమకదానవుందునిమి సొంపుగ ధాతకు వాగ్ఘనంబులం
బ్రేమనొసంగినాఁడవుసు • మీ మునుకృష్ణమహాత్మ్య, శ్రీహరీ॥ ౩౧

మ॥ సుధకై మున్ను సురాసురుల్ జలనిధిన్ • శోధింపగా, మంథరం
బు, ధరం, గ్రుంకగ సర్వలోకము లయం • బుం బొందు నాయంచు, లో
కవ్యధఁ గల్గంగఁ గూర్మరూపివగుచుం • బాగొప్పవేంచేసిది
క్ప్రథితంబౌ యశమొప్పఁ దాల్చితికదా • ప్రాభవంబున శ్రీహరీ॥ ౩౨

మ॥ ధరణింజాపగఁజుట్టిదిట్టయగుచున్ • దైత్యారి స్వర్ణాక్షుఁడు,
దురతన్ సంద్రమునందు వేయుటకునై • దొడ్డొవడిం బోవగా
బరమక్రోధముతో, బరాక్రమముతో • వారాహవేషంబుతో
సరగన్ వానిని ద్రుంచలేదె నృహరీ • సర్వేశ్వరా శ్రీహరీ॥ ౩౩

మ॥ ఇదమిద్ధంమని చెప్పనేరనకటా • హీనుండు ప్రహ్లాదు బె
ట్టిదమై బెట్టినబాధ భక్తుడనుచుం • శ్రీ కేశవా ప్రోవుమ

న్నదయంబూని వడిగ హిరణ్యకశిపున్ బాధించునీకీర్తిది
గ్విదితంబేకద వేరచెప్పవలెనే • విశ్వాధిపా శ్రీహరీ॥ ౭౩

మ॥ వడుగై వామనుడై మహావిభవుడై • వర్ధిష్ణుడై జిష్ణుడై
కడుసొంపారగ బోయి, శ్రీహరి బలిం • గారుణ్యమేపారగా
నడుగులమ్మడిమూడుమంచుఁ గోరిబలిచే • నాత్రిలోక్యంబాతాళమం
డలపర్యంతమటంచువింటి, నినువే • డంగంటినో, శ్రీహరీ॥ ౭౪

మ॥ సకలక్ష్మాత్రియకంఠలుంఠన మహా * శౌర్యాతిరేకంబునం
బ్రకటాటోపముతోడ నగ్గముని వి * భ్రాజద్భుజాకాండముల్,
వికట భ్రూకుటివై, కుఠారమున, వే * వే ద్రుంచు నిన్నెన్న బ్ర
హ్మకును నైనందరమే భృగూద్వహ మహా * త్మామాధవా శ్రీహరీ॥

మ॥ హాలముంజంకనబెట్టి నెట్టన మునీం * ద్రాదుల్ ప్రశంసింప సొం
పలర న్నేగి జగజ్జనావళికిలో * నానందమేపారగా
ఖలకృత్యంబులుమాన్పి యల్లపుడు భ * క్త వ్రాతముంగాచితో
బలరామా గుణధామ నిన్నతితముం • బార్థించెదన్ శ్రీహరీ॥ ౭౭

మ॥ దరణీభారముఁబాపఁబుట్టిగురు శ * స్త్ర ప్రౌఢి గాధేయాధ్వ
ధ్వరముంగాచి సుబాహునిందునిమి వే * పాథోధిబంధించి వా
నరరాజుల్ వినుతింప జన్యమున నా * దేవతల్ స్తోత్రముల్
సెరపన్ రావణుఁ ద్రుంచినాడవుకదా * నేర్పారగా శ్రీహరీ॥ ౭౮

మ॥ పెరుగన్ మీగడ జుర్రి గోపికలతో * స్వేచ్ఛానుకూలంబుగాఁ
గరముంగ్రీడలజెంది పాండవుల వీ * కం బ్రోచి కంసాదులన్
వరబాహాబల మొప్ప గూల్చి కరుణా * పాథోధివై భక్తు లం
దరినిం బ్రోచితివయ్య యాదవకులా * ధారా రహిన్ శ్రీహరీ॥ ౭౯

మ॥ ఘనకోపారుణదృష్టి మున్న సురలన్ * గర్వాంధులన్ గ్రూరులన్
జనతాపంచకులన్ వధించియిపుడు * చైత్రైశ్వర్యమేపారఁగా
వినుతుల్ సేయగ భక్తులందరునుఁ * బ్రావీణ్యంబుగా దేవ మో
ద నిబద్ధంబగు బుద్ధవేషుడవుకాదా మాధవా శ్రీహరీ॥ ౮౦

మ॥ జనకాజ్ఞాపరిపాలనాపరుడవై • సర్వంసహామండలం
బు నపేక్షింపక సుంతయేనివనికిన్ • బోల్పారగానేగఁగా

దనుజాతుండు విరాముఁడొక్కఁడు కడుం ♦ దర్పించి రా, వార్ధిఁడుం
చిన మీకీర్తిఁ దిశావకాశములు నిం ♦ చెన్, గేశవా! శ్రీహరీ॥ ౭౧

ఉ॥ వాలికిభీతిమై బెదరి ♦ పారి, తొలంగి నినున్ భజింపగాఁ
జాలినిబూని నేఁగదరు ♦ చారవరేణ్యు సుకంఠునిం గృపన్
జాలభయంబు బోవఁతని ♦ శత్రుని వాలిని నొక్కకోలచేఁ
గూలిచి, పట్టమిచ్చితివిఁ గొల్చినవానికి మున్ను శ్రీహరీ॥ ౭౨

శా॥ కామంబేర్పడ రావణుండు సతికై ♦ గక్షించి, క్రోధించి సం
గ్రామంబందున మున్ను సైన్యయుతుడై ♦ కాలంబునొందెన్గదా
రామా నీదగు వాడికోలలను దో♦గంబై సదుఃఖంబుతో
నేమందున్ భువిపాపకర్ములగతిన్ ♦ హీనాంతకా శ్రీహరీ॥ ౭౩

ఉ॥ నీపదపద్మసంశ్రితుఁడు ♦ నీదయచేత నాంజనాసుతుం
డాపదసూంతయున్గనక ♦ హాయిగ నీకుశలంబు సీతకున్
దాపముబోవఁ జెప్పె ము ♦ దంబున నంబరచారులెల్లన
వ్వా పరమాద్భుతంబిదియ ♦ హా యనిమెచ్చగ మున్ను శ్రీహరీ॥ ౭౪

ఉ॥ మానవదేవతాధిపుల ♦ మున్ను నలంది ముదంబుజెందిని
ర్దీనమనంబుతోడ వసు ♦ దేవునకున్ దనయుండవై జగ
న్మానితశక్తియుక్తుఁడవు ♦ నై వసియించి ధరాభరంబున
న్మానము గాగ బాపునిను, ♦ నొప్పుగఁ గొల్చెదనయ్య శ్రీహరీ॥ ౭౫

ఉ॥ దేవ, మహానుభావ వసు ♦ దేవునకున్ గుణధన్య దేవకీ
దేవికిఁ, బట్టివయ్యెకడు ♦ ధీరుఁడు కంసునిభీతిబో, యశో
దావనితామతల్లికిని ♦ తద్దయు, గూర్మినినించుపట్టినీ
పావనగాథలన్వినిన ♦ వాడెకదా గుణశాలి శ్రీహరీ॥ ౭౬

చం॥ అకటకటా ఖలుండు శక ♦ టాసురుఁ డాత్మఁ గొంకింతయేని గొం
కక పనికూనవైచతరి * గంసునిపంపున వేగవచ్చి పా
యక, భవదుజ్జ్వలద్ఘనపదాంబుజఘాతముచేతి ముక్తివా
రకఁ గనియెం గదా ముదము రాజిల మెచ్చుమునయ్య శ్రీహరీ॥ ౭౭

చ॥ భళిభళి నీమహత్త్వపరిపాకము దెట్టిదొ కాని ♦ పూతనా
లలన యఘాంతరంగయయి లాలన ♦ నిన్వధియింపవచ్చినం

బలిమినిదానియాయువును • బాయగజేసియు ముక్తినిచ్చితా
వలరగ దానిపూర్వఫల • మంచితభాగ్యమదేమొ శ్రీహరీ॥ ౮౮

చ॥ అరుదుగనొక్కవాడు నృప • భాసుర దీపున వాలమందలో
బోరివోరి సంచరించుచును • బోవుచు నిన్నధియింపనెంచుచుఁ
బరవడియత్నమూనగ న్ని • పావరుణాలయ వానిదుగించియుఁ
నరకవిముక్తుఁజేయవె జనార్దన దైత్యకులాంత శ్రీహరీ॥ ౮౯

చ॥ మరియొకనాడు మన్నుదిన • మన్నుదినెన్ మనపిల్లవాడు త
ల్లిరో యనిచెప్ప రాముడు భ • లీ భళి తల్లికి గొంకి మెల్లగా
విగతరసర్వవస్తుసము • దీరితమైన యజాండభాండముఁ
బరువడి జూపలేదెముఖ • పంకజమందున మున్ను శ్రీహరీ॥ ౯౦

చ॥ వరలగనొక్కరోజున, న • బాగుబీనల్లరిసేయుచుండగా,
నెరిగియశోదకోపమున • నేమిరకృష్ణయ యింతయాగడం
బరుదగునే యటంచుగడు • నాతురతన్నిను రోలగట్టనే
మరకవనంబుఁజేరి వెస • మద్దులద్రుంచగలేదె శ్రీహరీ॥ ౯౧

ఉ॥ ఆర్తులఁబ్రోచువాడవు క • దా జగదీశ్వర కృష్ణకృష్ణము
మూర్తులలోన నీవె ఘన • మూర్తివి దైవమువీవెగా తృణా
వర్తునిఁద్రుంచినాడ వటు • వంటి మహాత్ముఁడవీవు నాయఘ
మ్మార్తినిఁ ద్రుంచలేవె స్మర • సుందర శ్రీకర శౌరి, శ్రీహరీ॥ ౯౨

ఉ॥ మంగళమయ్య నిత్య మన • మానకృపాకర నన్నుఁబ్రోవగా
వెంగలినై యనేకములు • వైరితనంబునదోషకృత్యముల్
రంగుగఁజేసినాడను ము • రత్రిదశారివినాశ యీశ వా
రింగనవ్యాయమా నెకో ము • నిప్రవరార్చితపాద శ్రీహరీ॥ ౯౩

ఉ॥ నందకుమార భక్తజన • నవ్యమహాప్రధితాగదాతి మ
ధ్వందినభానుమండల వి • ధప్రకటోత్తమతేజ ద్వారకా
నందనచందన వ్రజ జ • నవ్రజచిత్త విహార నీకిదే
వందనమయ్య నూరుపదివందలుగా నిరతంబు శ్రీహరీ॥ ౯౪

ఉ॥ మంగళమయ్యయాత్మనవ • మాకరపూజిత పాదపీఠికిన్
మంగళముప్రియమయునవ • మానితభవ్యదిగంతకీర్తికిన్

మంగళమాదిదేవునకు ♦ మానిమనస్సరసీరుహాళికిన్
మంగళమంచు నీకెపుడు ♦ మంగళహారతినిత్తు శ్రీహరీ॥ ౯౪

ఉ॥ కుందసమానదంత ముని ♦ కుంజరరక్షణదీక్ష సంతతా
నందపరాత్మ మాధవ స ♦ నాతన నూతన వారిజాక్ష యిం
దిందిరసన్నిభప్రథిత ♦ దివ్యశరీరవిలాసభాసురా
వందనమయ్య నూరుపది ♦ వందలుగానిరతంబు శ్రీహరీ॥ ౯౫

ఉ॥ వారిజపత్రనేత్ర సుర ♦ వంద్యపవిత్ర చరిత్ర దేవతా
వారపదద్వయార్పిత న ♦ వ్యనవకల్పక పుష్ప దామ శృం
గారగుణాభిరామ వ్రజ ♦ కాంతవిలాసవికాస లాలసా
హారతియిచ్చుచుంటిని గొను ♦ మా కనుమా దయానన్ను శ్రీహరీ॥ ౯౬

ఉ॥ శ్రీరమణీయహార యుత ♦ నీసుమసన్నిభచారుదేహ దే
వారవిదార ధీరసము ♦ దారగుణాకర ముక్తిభిక్షదాం
దార గమామనోహర బు ♦ ధప్రకరార్చిత పావనీకిదే
హారతియిచ్చుచుంటిఁ గొను ♦ మా కనుమా దయానన్ను శ్రీహరీ॥ ౯౭

ఉ॥ చిల్లులపాల్లెప్పగిదిఁ ♦ జిల్మినిఁగూర్చుచుఁ జిప్పలైననిం
పొల్లగనట్టులే నిబుధు ♦ లుత్తములందరు లిప్పలైననా
పల్కుల నీసిసింపకయు ♦ వైరివిదారకునిన్ను వేడి నా
యాల్కునుఁ దీసివేయుటకు నొప్పెడి వందనమంతు శ్రీహరీ ౯౮

మ॥ భవదుద్యత్పద భక్తిని శతకముల్ ♦ బాగొప్పగా జేసితిన్
భవనాశా సకలేశ సద్గురుణతోఁ ♦ బాలింపుమా దీని నో
భవమిత్రా యెటులైనఁగాని క్షమదే ♦ భావింపుఁ [illegible] రక్షింపుం
భవచిత్తుండను నీదుపుత్రుండను గా ♦ పంజూ[illegible] నన్ శ్రీహరీ॥ ౯౯

శా॥ నీదాసుండను కింకరార్యుడను మా * నింపన్ వెన్నన్న స
ర్వాదిత్యాధిప నాదుసఖ్యముల నీ * కర్పించుచున్నాడ మా
ర్యాదాలంకృతదీనపాలనయును న్నైదై ♦ త్యధ్వంసనాత్యంత ద
క్షా దేవా దయనిల్పుమయ్య భువినా ♦ చంద్రార్కముల్ శ్రీహరీ॥ ౧౦౦

— సంపూర్ణము. —

ఏతద్గ్రంథకర్తచే రచింపబడిన పుస్తకములు.

ఆంధ్రసౌభద్రీయము (మహాకావ్యసమాన ప్రబంధము)

[illegible] పద్యములు.

([illegible] పాడుకొనదగిన పాటలు [illegible] ప్రకరణము)

రామాభ్యుదయము.		
[illegible]		[illegible]
[illegible]		నాటకములు,
[illegible]		[illegible],
[illegible]		
[illegible]	([illegible])	
[illegible]	(నాటకము)	
[illegible]	(నాటకము)	ఈ గ్రంథములు
[illegible]	(నాటకము)	ముద్రితములు.
శ్రీ[illegible]	([illegible])	
[illegible]	([illegible])	
[illegible]		
[illegible]	[illegible]	
[illegible]		

ఇట్లు, విన్నవించు,

[illegible]

[illegible]

జగ్గయ్యపేట.

[illegible]

13352